# మత్స్య వంటకాలపై అవగాహన సదస్సు

ఈనాడు E-PAPER

07 Nov 2013

**లంకెవానిదిబ్బ(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే**: మత్స్య సంపదను సక్రమంగా వినియోగించుకుంటే ఆర్థికంగా వృద్ధిచెందవచ్చని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (విశాఖపట్నం) శాస్త్రవేత్త బి.కె. పండా అన్నారు. రేపల్లె మెడికల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని లంకెవానిదిబ్బలో మత్స్య పరిశ్రమపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మత్స్య సంపదతో వంటకాలు, పచ్చళ్ల తయారీపై నిపుణుడు భూషణం అవగాహన కల్పించారు. స్థానికంగా ఉన్నత పాఠశాలలో చదివి ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించిన ఇద్దరు విద్యార్థులకు రూ.1500 చొప్పున ఎంపీపీ ఉపాధ్యక్షులు వేజెళ్ల ప్రకాశరావు ఆర్థిక సహాయం అందించారు. సర్పంచి పాపారావు, కె.వెంకటేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న శాస్త్రవేత్త పాండా

## చేపల పరిశ్రమపై శిక్షణ

సాక్షి e-paper

రేపల్లెరూరల్, న్యూస్‌లైన్ : మత్స్యసంపద జీవనోపాధికి ఉపకరించటంతో పాటు దేశ ఆర్థిక స్థితిని మెరుగుపరచటంలో కీలక పాత్ర పోషిస్తోందని విశాఖపట్నం సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ శాస్త్రవేత్త బీకే పాండా చెప్పారు. మెడికల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్‌ఆర్‌ఐలు సక్కుర్తి జయంతి-రవి దంపతుల ఆర్థిక సాయంతో బుధవారం లంకెవానిదిబ్బ గ్రామంలో చేపల పరిశ్రమపై నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సర్పంచ్ చిలకలపూడి పాపారావు అధ్యక్షత వహించారు. పాండా మాట్లాడుతూ మత్స్య సంపదను ఉపయోగించి అధునాతన వంటకాలు, పచ్చళ్లను తయారు చేయవచ్చని తెలిపారు. వేటలో లభించే మత్స్య సంపద ఎక్కువ కాలం నిల్వ ఉండేలా పచ్చళ్లు తయారు చేస్తే ఆర్థికంగా మత్స్యకార కుటుంబాలు అభివృద్ధి చెందుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు వేజెళ్ల ప్రకాశరావు, సభ్యులు జి.భూషణం, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరావు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.